ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 144 మంగళవారం 27-05-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## ఉగ్రవాదం అంతానికి పాక్ ప్రజలు
# ముందుకు రావాలి

**లేదంటే మా సైన్యం ఆగ్రహానికి గురికాక తప్పదు.. ఉగ్ర దాడి జరిగితే మోదీ మౌనంగా ఉంటాడా?**

**మా చెల్లెళ్ల బొట్టు చెరిపేవారిని అంతమొందించి తీరతాం: మోదీ**



**దాహోద్/భుజ్, మే 26:** ఉగ్రవాదం అంతానికి పాక్ ప్రజలు ముందుకు రావాలని ప్రధాని మోదీ పిలుపిచ్చారు. వారి ప్రభుత్వం, ఆర్మీ తమ స్వార్థం కోసమే టెర్రరిజానికి మద్దతిస్తున్నాయని తెలిపారు. శాంతిమార్గం ఎంచుకోకపోతే వారు భారత సైన్యం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిలో భారత్ ముందంజలో ఉంటే.. దానిపై విద్వేషం పెంచడం.. కీడు చేయడమే పాకిస్థాన్ ఏకైక లక్ష్యంగా పెట్టుకుందని ధ్వజమెత్తారు. పహల్గాంలో అమాయక టెర్రరిస్టులపై ఉగ్రవాదులు దాడిచేస్తే ఇండియా, మోదీ మౌనంగా ఎలా కూర్చుంటారని ప్రశ్నించారు. మన అక్కచెల్లెళ్ల నుదుట బొట్టు చెరిపే సాహసం ఎవరు చేసినా వారిని అంతం చేసి తీరతామని సభికుల హర్షధ్వానాల నడుమ ప్రకటించారు. రెండ్రోజుల పర్యటన నిమిత్తం గుజరాత్ వచ్చిన ఆయన తొలిరోజు సోమవారం వడోదరాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. కల్నల్ సోఫియా ఖురేషీ కుటుంబ సభ్యులు కూడా దీనికి హాజరయ్యారు. అనంతరం దాహోద్, భుజ్‌లో జరిగిన బహిరంగ సభల్లో ప్రధాని మాట్లాడారు. టెర్రరిజాన్ని పాక్ టూరిజంగా భావిస్తోందన్నారు. ఇది ప్రపంచానికే ప్రమాదమని చెప్పారు. 'పాక్ ప్రజలను ఒకటి అడుగదలచుకున్నాను. ఇన్నేళ్లలో మీరు ఏం సాధించారు? ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినవారు మీ జీవితాలను నాశనం చేశారు. ఉగ్రవాదం మీ ప్రభుత్వానికి, సైన్యానికి సంపాదన మార్గం. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి మీరే ముందుకు రావాలి' అన్నారు. ఇదిలా ఉండగా, భారతీయ పండుగల సందర్భంగా విదేశాల్లో తయారైన టపాసులు, గణేశ ప్రతిమలు కొనడంపై ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి దిగుమతి వస్తువులను కొనడం ఆపాలని మీరు యోచించరా అని ప్రజలను ప్రశ్నించారు. దేశ ప్రగతి కోసం దేశీయంగా తయారయ్యేవాటినే కొంటామని అందరూ సంకల్పం తీసుకోవాలని పిలుపిచ్చారు. దాహోసలో రూ.24 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.

**మహిళా సాధికారతకు మోదీ ఎంతో చేశారు: సోఫియా సోదరి**

ఎయిర్‌పోర్టు నుంచి వైమానిక దళ కేంద్రం వరకు కిలోమీటరు వరకు మోదీ రోడ్‌షో సాగింది. కల్నల్ సోఫియా ఖురేషీ స్వస్థలం వడోదరా అన్న సంగతి తెలిసిందే. రోడ్‌షోకు ఆమె తల్లిదండ్రులు, కవల సోదరి షైనా ఖురేషీ, సోదరుడు మొహమ్మద్ సంజయ్ ఖురేషీ కూడా హాజరయ్యారు. షైనా ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానిని కలవడం సంతోషంగా ఉందన్నారు. మహిళల సాధికారతకు ఆయన ఎంతో చేశారని కొనియాడారు.

**దేశంలో తొలి 'బాహుబలి' విద్యుత్ ఇంజన్‌కు పచ్చజెండా**

సీమెన్స్ కంపెనీ నిర్మించిన దేశంలోనే అత్యంత శక్తివంతమైన 9000 హార్స్‌పవర్ విద్యుత్ రైలు ఇంజన్‌ను మోదీ సోమవారం ప్రారంభించారు. దేశంలో రైల్వే ద్వారా వస్తు రవాణాను ప్రస్తుతం ఉన్న 27% నుంచి 45 శాతానికి పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఇది కీలకంగా నిలుస్తుంది. దేశంలో ఇంత భారీ సామర్థ్యం గల విద్యుత్ లోకోమోటివ్‌ను తయారుచేయడం ఇదే ప్రథమం. రైల్వే శాఖ నుంచి ఇలాంటి 1200 లోకోమోటివ్‌ల డిజైన్, తయారీ, నిర్వహణకు సంబంధించి లభించిన ఆర్డర్‌కు అనుగుణంగా దహోద్‌లోని ఫ్యాక్టరీలో సీమెన్స్ దీన్ని నిర్మించింది. గంటకి 120 కిలోమీటర్ల వేగంతో 5800 టన్నుల బరువును సునాయాసంగా తరలించగల సామర్థ్యం ఈ ఇంజన్‌కు ఉంది.

# రాయబారం..విఫలం!
## కవితతో ఫలించని కేసీఆర్ దూతల చర్చలు

కేసీఆర్ ఆదేశాలతో కవిత నివాసానికి దామోదరరావు, గండ్ర మోహనరావు

3 గంటలపాటు కొనసాగిన చర్చలు

**పార్టీకి, కుటుంబానికి నష్టమంటూ వివరణ**

ఫోన్లో మాట్లాడిన కేసీఆర్ తొందరపడొద్దని కుమార్తెకు సూచన

**పార్టీలో తన పరిస్థితి ఏమిటో ఇప్పుడే స్పష్టం చేయాలని పట్టుబట్టిన కవిత**

లేకపోతే తన దారి చూసుకుంటానని వెల్లడి



**హైదరాబాద్, మే 26:** ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం జరిపిన రాయబారం విఫలమైందా!? వరుసగా రెండు సార్లు రాయబార ప్రయత్నాలు చేసినా.. ఆమె ఏమాత్రం మెత్తబడలేదా!? పార్టీలో తన ప్రాధాన్యం.. పార్టీ అధికారంలోకి వస్తే తన పరిస్థితిపై ఇప్పుడే స్పష్టత ఇవ్వాలని పట్టుబట్టారా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే అంటున్నాయి అత్యంత విశ్వసనీయ వర్గాలు. పార్టీలో తన పరిస్థితిపై ముందే స్పష్టత ఇవ్వాలని, లేకపోతే తన దారి తాను చూసుకుంటానని కాస్త ఘాటుగానే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో కేసీఆర్‌కు కవిత లేఖ రాయడం, ఆమె అమెరికాలో ఉన్నప్పుడు అది బహిర్గతం కావడం.. దానిని తానే రాశానని స్పష్టం చేసిన కవిత.. కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలే దానిని లీకు చేశాయని తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఆదివారం కేటీఆర్‌ను పిలిపించుకుని కేసీఆర్ సంప్రదింపులు జరిపారు. కవిత వ్యవహారాన్ని ఓ కొలిక్కి తీసుకురాకుంటే మరింత నష్టం తప్పదన్న భావనకు వచ్చి.. సోమవారం ఆమె వద్దకు రాయబారం పంపారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో పార్టీ దూతలు కవిత నివాసానికి వచ్చారు. తొలుత, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడు, బీఆర్ఎస్ ఎంపీ దివికొండ దామోదర రావు సోమవారం మధ్యాహ్నం కవిత నివాసానికి చేరుకున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు సంప్రదింపులకు వచ్చానని ఆయన కవితకు స్పష్టం చేసినట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. కొంతసేపు చర్చించిన తర్వాత ఆయన వెళ్లిపోయారు. అనంతరం, పార్టీ లీగల్ సెల్ బాధ్యతలు చూసే గండ్ర మోహన్‌రావు కవిత నివాసానికి చేరుకున్నారు. ఆయన కూడా కొంతసేపు మాట్లాడి.. వెళ్లిపోయారు. కేసీఆర్ పంపిన ఇద్దరు దూతలూ ఒకరి తర్వాత మరొకరు కవితతో మాట్లాడారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు మూడు గంటలపాటు ఈ సంప్రదింపుల ప్రక్రియ నడిచినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. దివికొండ దామోదర రావు, గండ్ర మోహనరావు ఇద్దరికీ కూడా కేసీఆర్ కుటుంబంతో బంధుత్వం ఉన్నట్లు పార్టీలోని సీనియర్ నేతలు చెబుతున్నారు. అందుకే వారిని సంప్రదింపుల కోసం పంపినట్లు సమాచారం.

# ముంబయిలో భారీ వర్షాలు..

## 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!

ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో



ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ (%×వీణ%) శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.

# ముగిసిన సరస్వతి పుష్కరాలు

**చివరి రోజు 2.25 లక్షల మంది రాక**

**మొత్తంగా 15.9 లక్షల మంది హాజరు**

**భూపాలపల్లి/కాళేశ్వరం మే 26**

భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఈ నెల 15 నుంచి 12 రోజుల పాటు సాగిన సరస్వతి పుష్కరాలు సోమవారం ముగిశాయి. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వచ్చిన ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 15.9 లక్షల మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించారు. చివరి మూడు రోజుల్లోనే సుమారు 8 లక్షల మంది భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. చివరి రోజైన సోమవారం 2.25 లక్షల మంది భక్తులు వచ్చారు. ఈ వేడుకలకు 6 లక్షల నుంచి 8 లక్షల మంది వస్తారని దేవాదాయ శాఖ అంచనా వేయగా ఎవరూ ఊహించని రీతిలో 16 లక్షల మంది వచ్చారు.

# ఆలేరు చెరువు మట్టి తస్కరణ..

## చెరువు మట్టి హైవే నిర్మాణానికి తరలింపు

తెగినకట్ట నిర్మానాణికి సరే హైవే నిర్మాణానికి ఆశాస్త్రియంగా లోతైన అఘాదాలు తోవ్వడానికి పెర్మిషన్ పై అనుమానాలు,

**-ఎన్ని రోజుల పెర్మిషన్ ఇచ్చారు! ఎన్ని వందల క్యుబిక్ మీటర్స్ ఉంటుంది! ఎంత డబ్బు ప్రభుత్వానికి చెల్లించారు!జి ఎస్టీ ఎంత కట్టారు**

ఒక్కో ట్రాక్టర్ మట్టికి 800 వందల రూపాయలు,

టిప్పర్ కనీసం 5వేలు, ఒకరోజు 20తిప్పర్ల ద్వారా లక్షల రూపాయల ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్నారు...

తెగిన కట్టను మట్టితో కడుతున్నారు! నాణ్యత లేకుంట కడితే మళ్ళీ తెగిపోతోంది అని వ్యక్తం అవుతున్న అభిప్రాయాలు

4 లో..

**అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి...**

మహబూబాబాద్ డివిజన్ చుట్టూ చెరువుల మట్టిని అడ్డగోలుగా తోలుకుంటున్నారు, వొండ్రు మట్టిని రైతుల కన్నా ఇటిక, రియల్ మాఫియాల లోతైన వెంచర్ లను నింపటం కోసం దోచుకుంటున్నారు, పెర్మిషన్ ఇసుమంత కాని కొండంత తొవ్వుతున్నారు దానికి ప్రభుత్వ నియంత్రణ ఉన్నదా లేదా అనే సమాచారం పై అనుమానాలకు తావిస్తోంది. రేయి పగలు అనే తేడా లేకుండా రోజుల తరబడి చెరువుల మట్టిని తవ్వేస్తున్నారు, చెరువులను ఓపెన్ కాస్ట్ చేస్తున్నారు. చెరువులో సుమారు తాడిచెట్టు లోతు పెద్ద సైజ్ జేసీబీ లతో గోతులు తొవ్వుతున్నారు., జెసిబిల సహాయంతో ఓపెన్ కాస్టు చేస్తున్నారు. ఒకటా రెండా సుమారు నాలుగు ఐదు పెద్ద సైజు జెసిబిలు సుమారు 20 టిప్పర్స్ తో అడ్డు అదుపు లేకుండా మట్టిని హైవేక్ తరలిస్తున్నారు,ఈ అక్రమ విధానం ద్వారా లక్షలాది రూపాయలు అక్రమంగా చేతులు మారుతున్నాయని చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో గ్రామ మనుషులు గోతుల్లో పడి చేస్తే బాధ్యత ఎవరిది అనే పలు ప్రశ్నలు ఉత్పన్నామౌతున్నాయి" ఆలేరు చెరువు మట్టి తస్కరణ వివరాల పై కథనం






# జూన్ 2 నుంచి స్లాట్ బుకింగ్ విధానం

**రిజిస్ట్రేషన్లకు 'ఆధార్-ఈ' సంతకం అమల్లోకి**

**ప్రయోగాత్మకంగా కూసుమంచి, ఆర్మూర్‌లో: పొంగులేటి**

**హైదరాబాద్, మే 26:** రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తీసుకొస్తున్నట్లు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా ఆధార్-ఇ సంతకం అమల్లోకి తీసుకొస్తున్నామని చెప్పారు. తొలుత ప్రయోగాత్మకంగా ఖమ్మం జిల్లా కూసుమంచి, నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దీన్ని అమల్లోకి తెచ్చామని వివరించారు.సచివాలయంలో ఉన్నతాధికారులతో సోమవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు అవినీతికి దూరంగా ఉంటూ.. ప్రజలకు పారదర్శకమైన సేవలను అందించాలనిఅన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచేలా సబ్ రిజిస్ట్రార్ల పని తీరు ఉండాలని సూచించారు

# దేశ సంపద అంబానీ, ఆదానీల చేతుల్లో

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి



**తొలి సమయం వరంగల్ మే 25:** సోమవారం సిపిఐ హనుమకొండ జిల్లా ద్వితీయ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. బహిరంగ సభ ముందు డాక్టర్ సోమేశ్వర్ హాస్పిటల్ నుండి హై స్కూల్ వరకు సిపిఐ భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా ముఖ్య అతిధి వెంకట్ రెడ్డి మాట్లాడారు. . మోడీ పాలనలో సంపద అంతా కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం అయిందని, అందుకే పేదల బతుకులు మారలేదని అన్నారు. మోడీ అధికారంలోకి రాక ముందు కేవలం 50 లక్షల కోట్లు ఉన్న అప్పు నేడు 160 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు.

**జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ ప్రజా పోరాటాలు**

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఐ రాజీలేని ప్రజాపోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శ అన్నారుహాసన్ పర్తి ఎర్రజెండాలతో ఎరుపెక్కిందిరెండు రోజుల పాటు జరుగనున్న సిపిఐ హనుమకొండ జిల్లా మహాసభలు సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్ర జెండాలు, బ్యానర్లతో, పురుషులు ఎర్ర చొక్కాలు ఆకర్షణ గా నిలిచాయి స్థానిక సోమశేఖర హాస్పిటల్ నుండి హైస్కూల్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం హైస్కూల్ లో జరిగిన బహిరంగ సభలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేదునూరి రాజమౌళి, నేదునూరి జ్యోతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, నద్దునూరి అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, డాక్టర్ మార్క శంకర్ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, నకిర్త ఓదెలు, బాషబోయిన సంతోష్, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, ఎదునూరి వెంకట్రాజం, బత్తిని సదానందం, కొట్టెపాక రవి, హసన్ పర్తి మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ ఆద్వర్యంలో కళాకారులు పాటలు పాడి ఉత్తేజ పరిచారు.

# ఘనంగా శ్రీ రామకృష్ణ విద్యాలయం పదవ తరగతి రజితోత్సవం సంబురాలు

**తొలి సమయం మహబూబాబాద్ మే 25** శ్రీ రామకృష్ణ విద్యాలయం 2000-01 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు స్థానిక ఆర్ సి కన్వెన్షన్ హాల్లో రజితోత్సవ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ గుండోజు దేవేందర్ మాట్లాడుతూ... నాటి ఈ విద్యార్థులు ప్రస్తుతం పేరెంట్స్. నాటి విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులకు గౌరవం ఇచ్చారు. వారు మార్గదర్శకాలు గౌరవిస్తూ ముందుకు పోయారు. విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. కష్టం, సుఖం సమానం గా భావించారు. ఏ సమస్య అయినా వెరవకుండా ధైర్యంతో ఎదురుకొని నిలబడ్డారు. నిజంగా అది గర్వకరణం అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్నది ప్రమాదకరమైన పరిస్థితి. తల్లిదండ్రులు పిల్లలకు భయపడి వారికి జీవిత విషయం చెప్పలేకపోతున్నారు. ఇది శోచనీయం. విద్యార్థులకు గురువులు క్రమశిక్షణ, విద్యా నైపుణ్యాలు ఇవ్వలేక పోతున్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. క్షణికావేశంలో



తిరిగి రాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. మీరైనా మీ పిల్లలకు అన్ని బంధాలు, స్నేహం, ధైర్యం, భవిష్యత్తు నిర్ణయాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, మనోధైర్యం, విషయంపై పరిజ్ఞానం, దేశ భక్తి, పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రులు గురువులను పూజించడం, నీతి కథలు, యోగా, మౌనం తదితర అంశాలపైఅవగాహన కల్పించాలి. ప్రోత్స హించాలి, అభినందించాలని ఉద్బోధించారు. ఫకృద్దీన్(తాజ్) నాయకత్వం లో 2000-01 విద్యార్థులు తాజాగా శ్రీ రామకృష్ణ విద్యాలయం పునః పునః ప్రారంభం చేయడానికి ప్రయత్నాలు చేయడం శుభ సూచకం. అందుకోసం పూర్వ విద్యార్థులు, మాజీ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు సహకారం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పాఠశాల రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పాఠశాల కొరకు పని చేస్తానని ప్రకటించారు. పాఠశాల మూలాలు నిలపాలి. గుండోజు విశ్వనాథం గారు నాటిన ఈ వృక్షం ఇంకా 100 సంవత్సరాలు సేవలు అందించే దిశగా శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు ముందుకు రావాలని ఆహ్వానించారు తొలుత చనిపోయిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పహిల్వాన్‌వీర యోధులకు నివాళులు అర్పించారు. చివరకు ఉపాధ్యాయులకు చాలువలు కప్పి, షీల్డ్ బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మహేందర్, కృష్ణమాచారి, రాజేశ్వర్, అలీ, విద్యార్థులు ఫకృద్దీన్, బానోత్ సురేష్, కర్ణాకర్, బండి శ్రీనివాస్, అనిల్ కుమార్, వెంకన్న, హారిక, గుండోజు రాధిక, చైతన్య, అశోక్, జ్యోతిర్మయి, ప్రియాంక, శ్వేత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి సమయం, మహబూబాబాద్ మే 25:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. విధంగా వివిధ శాఖల కు చెందిన ( 122 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు రవాణా తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై సమీక్ష నిర్వహించారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఏఓ విజయనిర్మల, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, డిపిఓ హరిప్రసాద్,జిల్లా అధికారులు, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు



# పదేండ్ల సమస్యకు పది నిషాల్లో పరిష్కారం

## యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకూడదు ఎమ్మెల్యే నాయిని



**తొలి సమయం వరంగల్ మే 26** వరంగల్ పశ్చిమనియోజకవర్గం కాజీపేటలోని 47వ డివిజన్ కడిపికొండ ఫ్లయ్ఓవర్ బ్రిడ్జ సమీపంలోని %జూూ% (ఎలక్ట్రికల్ లోకొ షెడ్) వద్ద గల రైల్వే ట్రాక్ కిందినుండి ఉన్న కల్వర్టును శుభ్రపరిచె కార్యక్రమాన్ని ఈ రోజు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రారంబించారు .కల్వర్టులో కూరుకుపొయిన చెత్త వల్ల వర్షాకాలంలొ నీరు నిలిచి బుడిదిగడ్డ,బాబుజినగర్,డిజిల్ కాలని,రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాలు మునిగిపోయి అయా ప్రాంతాల్లో నివసించె వారి ఇండ్లల్లొకి నీరుచేరి ప్రజలు ఇబ్బం దులకు గురి అయ్యెవారు, కొద్దివానకె కాజీపేట రైల్వే స్టేషన్ మూనిగిపొయేది దానిద్వారా నీరు బయటికివచ్చి రొడ్లన్ని జలమయమై చిరు వ్యాపరస్తులు వాహనదారులు ఇబ్బందుల పాలైయ్యెవారు. రానున్న వానకాలం దృష్ట్యా మల్లి ఇలాంటి సమస్య తలెత్తకూడదని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ౖలేవ్వే అదికారులతో కలిసి ELS వద్ద గల కల్వర్టుని పరిశీలించి తక్షనమె తగు చర్యలు చేపట్టాలని సంబదిత %+ఔవీజ వీఎూ% మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులకు అదేశాలు జారి చేశారు, తద్వార %+ఔవీజ% నుండి వెంటనే రెండు %జీజదీ% లను తెప్పించి పనులను ప్రారంబించారు.కల్వర్టు శుద్దికరణ మరియు నిర్మాణ పనులు యుద్దప్రాతిపదికన జరగాలని రానున్న వర్షాలకు చుక్క నీరు నిల్వకుండ చెయ్యలని ఎలాంటి అవసరం ఉన్న తక్షనమె తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అదికారులకు సూచించారు, కాంగ్రేస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని ఈ సందర్బంగ అయన తెలియజేశారు.పదేండ్ల సమస్యను తన దృష్టికి తీసుకురాగానె పది నిమిషాల్లొ పరిష్కారం చూపినందుకు స్థానిక ప్రజలు అనరంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలొ రైల్వే మరియు మునిసిపల్ ఇంజనీరింగ్ అదికారులు %వీఎూ, +ఔవీజ% సిబ్బందితో పాటు స్థానిక కార్పోరేటర్లు మాజి కార్పొరేటర్లు,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు, కాంగేస్ సీనియర్ నాయకులు,యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# జీలుగు విత్తనాల పంపిణీ

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి మే 26** దంతాలపల్లి మండల కేంద్రంలో ని రైతు వేదికలో జీలుగుతనాలు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ హాజరై రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కొమ్ము వాసు ప్రభుత్వ అధికారులు శిరీష దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం, మహబూబాబాద్ మే 25:** జిల్లాలో ప్రారంభం అయిన లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం, అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్లో జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం- 2025, ను పక్కగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలోని ( 390 ) మీసేవ ద్వారా ట్రైనింగ్ చేసి లైసెన్స్ లు పొందుటకు ఈరోజు మొదటి విడతగా (203) మందికి ఈ రోజు నుండి జూలై 26, వరకు (50) రోజులు పాటు ఉదయం:9గంటల నుండి సాయంత్రం:5 గంటల వరకు రెండు సెక్షన్స్ గా చేసి థీరి, ప్లాటింగ్ కు ఒకసెక్షన్, క్షేత్ర స్థాయి సర్వే, ప్లాటింగ్కు ఒక సెక్షన్ కింద తరగతులు, నిర్వహించి వారికి శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని,శిక్షణా కార్యక్రమంకు హాజరైన సర్వేయార్లుకు సర్వే మెటీరియల్ అందచేశారు,

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,ఎంపీ



**తొలి సమయం వరంగల్ మే 26** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 49 వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ లో మరియు గణేష్ నగర్ లో,63 వ డివిజన్ ఈద్గా రోడ్డు మరియు జూబ్లీ మార్కెట్ లో రూ.1.70 కోట్లతో అంతర్గత రోడ్డు నిర్మాణాలు,సైడ్ డ్రైన్ మరియు కల్వర్టు నిర్మాణ పనులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య తో కలిసి శంకుస్థాపనలు చేశారు.స్థానిక కాలనీలలో పర్యటించి పరిస్థితులని పరిశీలించారు,నిర్ణీత సమయంలో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతి డివిజన్ అభివృద్ధికి నాడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నానని ప్రజల సహకారంతో రానున్న రోజుల్లో స్థానిక నాయకుల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ మరియు ఆయా డివిజన్ ల ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ



**తొలి సమయం వరంగల్ మే 26** సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు.ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ"డైవర్షన్ పాలిటిక్స్"పాల్పడుతూ ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఎంపీ వద్దిరాజు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు

# ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి

## జిల్లాకలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 26**

రానున్న వర్షాకాలంలో ముంపు నివారణకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశపు హాలులో సోమవారం అన్ని శాఖల అధికారులతో రానున్న వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణిలతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిధిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జిలు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనం చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని,రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, డి వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు.గ్రామాలలో మురుగు నీటి నిలువలు లేకుండా డ్రైనేజ్ వ్యవస్థను పూటిక తీతతో పాటు పారిశ్యుధ్యం నిర్వహణ జరగాలన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, పోలీస్, అగ్నిమాపక, వ్యవసాయ, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులు రానున్న వర్షాకాలంలో ఆయా శాఖల తరఫున తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

**తొలి సమయం వరంగల్ మే 26**

ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్షఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధి కారులతోఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి



తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు.ఉత్తర తెలంగాణకు తలమానికంగా జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు.వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు.అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు .అంతకుముందు హైదరా బాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర,ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజును కలిసిన దివ్యాంగ నాయకులు

**తొలి సమయం వరంగల్ మే 26**

దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తాను – కడియం కావ్యచురుగ్గా పనిచేస్తున్న దివ్యంగా నాయకులకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తాము – కె ఆర్ నాగరాజునవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా దివ్యంగా నాయకులు ఈరోజు అనగా తేదీ : 26 – 05– 2025 సోమవారం రోజున హనుమకొండలోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో గౌరవనీయులు ఎంపీ కడియం కావ్యని మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఈ క్రింది సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 1) దివ్యాంగుల ఓటు బ్యాంకును గుర్తించి దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని , అదేవిధంగా దివ్యాంగులకు నామినేటెడ్ పోస్టులలో మరియు చైర్మన్ లలో మరియు డైరెక్టర్ లలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని మనవి. 2) ఉమ్మడి వరంగల్ జిల్లాలో దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పసులో అనేక ఇబ్బందులు ఉన్నాయి.వీటిని పరిష్కరించాలని మనవి. 3) ఇందిరమ్మ ఇండ్లలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ ను కచ్చితంగా అమలు చేయాలని మనవి. 4) దివ్యాంగులకు ఇచ్చే ఆసరా పెన్షన్ ను వెంటనే 6000 రూపాయలకు పెంచాలని మనవి. 5) దివ్యాంగులకు సంబంధించిన అన్ని ఆఫీసులను వెంటనే వేరు చేయాలని మనవి. 6) జిల్లాలోని దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని మనవి చేయడం జరిగింది. ఇట్టి విషయంలో ఎంపీ కడియం కావ్య వెంటనే స్పందించి ట్రైన్ పాసుల విషయం గూర్చి వెంటనే సమస్య పరిష్కారానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



దివ్యాంగుల సమస్యలపై చురుగ్గా పనిచేస్తున్న దివ్యాంగులకు తప్పకుండా అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీనికిగాను వారికి దివ్యాంగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు చెదలవాడ లక్ష్మీనారాయణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రాజు, మరియు మండల అధ్యక్షులు మందపురి అశోక్ ,ఆకులపల్లి రమేష్, దేవర రాజు, అమరరాజు స్వామి, బర్ల జనార్ధన్ మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఘనంగా జన్మదిన వేడుకలు



**తొలి సమయం వరంగల్ మే 26**

వరంగల్, TUWJF ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల అధ్యక్షులు మహమ్మద్ సాజిద్ పాషా పుట్టినరోజు వేడుకలు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండి బజార్లోని ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా జర్నలిస్టులు సాజిద్ పాషాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పుట్టినరోజును సంబరంగా జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన జర్నలిస్టులు, మహమ్మద్ సాజిద్ పాషా పత్రికా రంగానికి విశేష సేవలందించారని, ఫెడరేషన్ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఆయన ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండా లని, ఇలానే మరెన్నో పుట్టినరోజులను జరుపు కోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న TUWJF ఉమ్మడి వరంగల్ జిల్లా ఉర్దూ జర్నలిస్టుల కమిటీ కోశాధికారి మహమ్మద్ అమీర్ ఖాన్, సలహాదారులు ఇస్మాయిల్ జాబి, ఉపాధ్యక్షులు మహమ్మద్ మునవర్, మహమ్మద్ అక్రం,ఉప కార్యదర్శి మహమ్మద్ మాషక్, మహమ్మద్ రియాజ్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ నయీమ్ పాషా, మహావార్ స్టాఫ్ రిపోర్టర్ మిర్జా ఫతే ఉల్లా బెగ్, మహమ్మద్ రఫీక్, ఖాదర్ బాషా, అరుణ్ అడ్వకేట్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ మే 26**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.సాంస్కృతిక కార్యక్రమాలు ,స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు , ట్రాన్స్పోర్ట్ , ఆర్ అండ్ బి, ఫారెస్ట్,తదితర శాఖలు శకటాలు తయారు చేయవలసిందిగా సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకుల అక్రమ అరెస్టు దుర్మార్గం



భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంఘం,కార్మిక సమస్యలను కలెక్టర్కు విన్నవించేందుకు వెళ్తున్న భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం, వివిధ కార్మిక సంఘాల నాయకుల అక్రమ అరెస్ట్ సుబేదారి పోలీస్ స్టేషన్లో నిర్బంధం భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం(%దీ=ఖ% ), ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ మాసోత్సవాలను మే నెల పాటు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వివిధ కార్మిక సంఘాలు వారు గుర్తించిన కార్మిక సమస్యలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గారికి సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ సెల్లులో భాగంగా వారికి అందజేయాలని బయలుదేరిన కార్మిక సంఘ నాయకులను సుబేదారి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు విన్నవించేందుకు , వినతిపత్రం అందించేందుకు కలెక్టర్ వద్దకు వెళ్తున్న మమ్మల్ని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంటే అరెస్ట్ అన్యాయం,దుర్మార్గం,కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలపై అణచివేతలు, అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయి. అధికారులను కలిసేందుకు వెళ్తుంటే పోలీసులు బైండోవర్ చేశారు. హక్కుల కోసం పోరాడుతుంటే అరెస్ట్ చేయడం సబబు కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపాలరుల పొట్టకొట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.కార్మిక వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని అన్నారు. కాగా కార్మిక సంఘాల నాయకులను సుబేదారి పోలీసులు సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.నిర్బంధం మధ్యే వినతిపత్రం అందజేత హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్లో ఉన్న జిల్లా ఉన్నతాధికారులను కార్మిక సంఘాల నాయకులు కలిశారు. కార్మికుల సమస్యలు, ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. కాగా కార్మిక సంఘాల నాయకుల వెంట సుబేదారి పోలీసులు సైతం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి, వినతిపత్రం ఇచ్చి వెళ్లే వరకు ఉన్నారు వినతిపత్రంలో పేర్కొన్న డిమాండ్లు ఇవే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావాల్సిన క్లైమ్ వెంటనే విడుదల చేయాలి.కార్మిక అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలి. లేబర్ అధికారులు కార్మిక అడ్డాలలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి కొత్త కార్డులు, పాత కార్డుల రెన్యూవల్ చేయాలి.కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా రావలసిన సంక్షేమ పథకాలను రెండింతలు పెంచాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం కార్మిక భవనానికి కేటాయించిన 2400 గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మించాలి ఆ భూమి అన్యాయాక్రాంతం కాకుండా కాపాడాలి.కార్మికులకి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉన్నత వైద్యం అందించాలి.కార్మికులకు నైపుణ్యం పెంపొందించే విధంగా ప్రోగ్రామ్స్ నిర్వహించాలి.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ రాష్ట్ర సలహాదారుడు ఎంజాల మల్లేశం, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు నాయిని రవి, రాష్ట్ర అధ్యక్షులు తేలు సారంగపాణి, నగర అధ్యక్షులు సిరికొండ బిక్షపతి ఉమ్మడి జిల్లా పెయింటర్ అధ్యక్షులు రాజారపు రాజు, మేకల రాజేందర్, భిక్షపతి, నారాయణగిరి రాజు, చేరాలు, శ్యామ్, ఎండి గౌస్ సాదిక్, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, ఎండి షబీర్, ఉమేందర్ నాయకులు సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది.

## మిస్ ఇండియా వివాదంపై విచారణ



హైదరాబాద్:మే 26

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా 72వ ప్రతిష్ఠాత్మక మిస్ వరల్డ్ పోటీలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన బ్రిటన్‌కు చెందిన మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ అనూహ్యంగా ఈ పోటీల నుంచి వైదొలిగి ఈ నెల 16న తిరిగి వెళ్లినట్టు తెలుస్తోంది. అయితే తొలుత తన వ్యక్తిగత కారణాల వల్ల పోటీల నుంచి తప్పుకుంటు న్నట్లు తెలిపిన మిస్ ఇంగ్లాండ్. తమ దేశానికి వెళ్లిన తర్వాత మిస్ వరల్డ్ పోటీలపై సంచలన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఇంగ్లాండ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మిస్ వరల్డ్ పోటీల నుంచి తప్పుకోవడానికి గల కారణాలు వివరించింది. అయితే పోటీల్లో పాల్గొనేం దుకు వచ్చిన పోటీదారుల ను పోటీల్లో భాగంగా ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉంచుతున్నారని.. టిఫిన్ చేసే సమయంలో కూడా మేకప్ తీసే అవకాశం ఇవ్వడం లేదని ఆమె ఆ ఇంటర్వ్యూలో తెలిపింది. కొన్ని సందర్భాల్లో నైట్ డ్రెస్సులతో కూడా ఉండాల్సి వస్తుందని చెప్పుకొచ్చింది. కొన్ని ఈవెంట్లలో మేల్ స్పాన్సర్లతో కూర్చోవాల్సి వస్తుందని.. ధనవంతులైన స్పాన్సర్లను అలరించేలా తమపై ఒత్తిడి తెచ్చారని సంచలన ఆరోపణలు చేసింది. ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో దీనిపై తీవ్ర చర్చ నెలకొంది.ఇక ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె ఆరోపణ ల్లో నిజానిజాలను తేల్చేందుకు సీనియర్ ఐపీఎస్ అధికారిణి శిఖా గోయల్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో మరో ఐపీఎస్ అధికారిణి రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయి శ్రీలతో కూడా ఉన్నారు. అయితే ఈ త్రిసభ్యకమిటీ ఇప్పటికే తమ దర్యాప్తును ప్రారంభించింది. పోటీల్లో పాల్గొన్న ఇతర యువతు లను విచారించి, వారి వాంగ్మూలాలను సేకరించ నుంది. అవసర మైతే వీడియో రికార్డింగ్ చేసి మిల్లా మాగీ ఆరోపణ ల్లో నిజమెంతో తెలుసుకో నుంది. ఆమె ఆరోపించిన విధంగా పోటీల సందర్భంగా నిర్వాహకుల నుంచి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే కోణంలో లోతుగా దర్యాప్తు చేయనుంది.

### తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో పదవుల పంచాయతీ

# తేలడం లేదు

అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిందన్న మాటే కానీ ఎవరికీ సంతృప్తి లేదు. మంత్రి పదవుల భర్తీ లేదు, నామినేటెడ్ పోస్టుల్లేవు.. కనీసం పీసీసీ



కార్యవర్గాన్ని కూడా భర్తీ చేయలేక పోతున్నారు. ఎప్పటికప్పుడు వివిధ కారణాలతో వాయిదాలు పడుతూనే వస్తున్నాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆ పనులు పూర్తి చేయాలని అనుకుంటున్నారు. హైకమాండ్ కూడా ఎప్పట్లాగే కసరత్తు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. కానీ గ్రీన్ సిగ్నల్ వస్తుందా అన్నది మాత్రమే ఎవరికీ అర్థం కావడం లేదు.

**మంత్రి పదవుల కోసం భారీ రేస్**

ఖాళీ ఉన్నది ఆరు మంత్రి పదవులు. కానీ పోటీ పడుతున్న వారు ఇరవై మంది వరకూ ఉన్నారు. ఇంకా మిగిలిన వారూ తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ చాన్స్ రాదని అనుకుంటున్నారు. అయితే ఇప్పుడు మంత్రి పదవుల్ని భర్తీ చేయాలంటే.. జిల్లాలు, సామాజికవర్గాలను సమన్వయం చేసుకోవాలి. అలా చేసుకుంటే ఆశలు పెంచుకున్న పార్టీ నేతలకు అవకాశం ఇవ్వలేరు. అలా ఇవ్వకపోతే వారు చేసే రచ్చ పార్టీని డ్యామేజ్ చేస్తుంది. అందుకే ఏడాదిగా మంత్రి పదవుల భర్తీ అంశాన్ని పక్కన పెట్టేశారు.

**కనీసం నామినేటెడ్ పోస్టుల భర్తీ అయినా ?**

కాంగ్రెస్ క్యాడర్ పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉంది. పార్టీని నమ్ముకున్న వాళ్లు.. తమకు ఏదో ఓ పదవి వస్తుందని ఆశ పడుతున్నారు. ఈ అశ ఇలా కొనసాగుతూనే ఉంది. కొన్ని పదవులు ప్రకటించినా ఇంకా మెజార్టీ పదవుల్ని ప్రకటించాల్సి ఉంది. ఇందు కోసం కొత్త ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఓ ఫార్ములాను రెడీ చేశారు. దానిపై కసరత్తు చేశారు. పదవుల పేర్లతో షార్ట్ లిస్టు కూడా రెడీ అయిందని చెప్పుకున్నారు. కానీ ప్రకటన మాత్రం రావడం లేదు.

**పార్టీపదవులపైనా అదే నాన్చుడు**

పీసీసీ చీఫ్ ను నియమించారు కానీ ఇప్పటి వరకూ కార్యవర్గం లేదు. మంత్రి పదవులకు, నామినేటెడ్ పోస్టులకు లింకు పెట్టి అక్కడ చాన్స్ దక్కని వారికి పార్టీ పదవులు ఇవ్వాలనుకుం టున్నారు. ఇక్కడా కసరత్తులు చేసి చాలా కాలం అయింది. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి నిర్ణయమూ ప్రకటించలేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడాలంటే.. ముందుగా క్యాడర్ కు పదవులు ఇవ్వాలి. ఎంత ఆలస్యం చేస్తే అంత డ్యామేజ్ జరుగుతుంది. రాష్ట్ర నాయకత్వాన్ని ఎంత బలంగా ఉంచితే.. వారు పదవుల పంపకం తర్వాత ఏర్పడే సమస్యల్ని అంతగా కవర్ చేస్తారు. కానీ ఈ రెండు విషయాల్లోనూ హైకమాండ్ నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోంది.

# ఆలేరు చెరువు మట్టి తస్కరణ..

## చెరువు మట్టి హైవే నిర్మాణానికి తరలింపు

తెగినకట్ట నిర్మానాణికి సరే హైవే నిర్మాణానికి ఆశాస్త్రియంగా లోతైన అఘాదాలు తోవ్వడానికి పెర్మిషన్ పై అనుమానాలు,

-ఎన్ని రోజుల పెర్మిషన్ ఇచ్చారు! ఎన్ని వందల క్యుబిక్ మీటర్స్ ఉంటుంది! ఎంత డబ్బు ప్రభుత్వానికి చెల్లించారు!జి ఎస్టీ ఎంత కట్టారు

ఒక్కో ట్రాక్టర్ మట్టికి 800 వందల రూపాయలు,

టిప్పర్ కనీసం 5వేలు, ఒకరోజు 20తిప్పర్ల ద్వారా లక్షల రూపాయల ప్రభుత్వ అదాయానికి గండి కొడుతున్నారు...

తెగిన కట్టను మట్టితో కడుతున్నారు! నాణ్యత లేకుంట కడితే మళ్ళీ తెగిపోతోంది అని వ్యక్తం అవుతున్న అభిప్రాయాలు

అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి...



**మహబూబాబాద్ డివిజన్ చుట్టూ చెరువుల మట్టిని అడ్డగోలుగా తోలుకుంటున్నారు, వొండ్రు మట్టిని రైతుల కన్నా ఇటిక, రియల్ మాఫియాల లోతైన వెంచర్ లను నింపటం కోసం దోచుకుంటున్నారు, పెర్మిషన్ ఇసుమంత కాని కొండంత తొవ్వుతున్నారు దానికి ప్రభుత్వ నియంత్రణ ఉన్నదా లేదా అనే సమాచారం పై అనుమానాలకు తావిస్తోంది. రేయి పగలు అనే తేడా లేకుండా రోజుల తరబడి చెరువుల మట్టిని తవ్వే స్తున్నారు, చెరువులను ఓపెన్ కాస్ట్ చేస్తున్నారు. చెరువులో సుమారు తాడిచెట్టు లోతు పెద్ద సైజ్ జేసీబీ లతో గోతులు తొవ్వుతున్నారు., జెసిబిల సహాయంతో ఓపెన్ కాస్టు చేస్తున్నారు. ఒకటా రెండా సుమారు నాలుగు ఐదు పెద్ద సైజు జెసిబిలు సుమారు 20 టిప్పర్స్ తో అడ్డు అదుపు లేకుండా మట్టిని హైవేక్ తరలిస్తున్నారు,ఈ అక్రమ విధానం ద్వారా లక్షలాది రూపాయలు అక్రమంగా చేతులు మారుతున్నాయని చర్చలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో గ్రామ మనుషులు గోతుల్లో పడి చేస్తే బాధ్యత ఎవరిది అనే పలు ప్రశ్నలు ఉత్పన్నామౌ తున్నాయి" ఆలేరు చెరువు మట్టి తస్కరణ వివరాల పై కథనం**

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మే 26 :** పొలాలకు బంక మట్టి వొండ్రు మట్టి పేరుతో చెరువులోని మట్టిని తస్కరిస్తున్నారు,బంక మన్ను కు కనీసం 2 మీటర్స్ లోతు తవ్వుతారు అలా తోవ్వడం వలన ప్రమాదం ఉండదు, విరుద్దంగా మొరం మట్టి కోసం చెరువును మొరం పొరలు తేలే వరకు పెద్ద పెద్ద ఆగాతాలలా పెద్ద పెద్ద గోతులు తొవ్వేస్తున్నారు ఆలేరు ప్రజలు మందలించిగా గ్రామ పెద్దలను మానేజ్ చేసినట్టుగా సమాచారం అయితే మానేజ్ చేయడం గిట్టని వారు విమర్శలు చేస్తున్నారని,తెలుస్తోంది ఆనోటా ఈ నోటా పడి నెల్లికుదురు మండల రెవెన్యూ అధికారులకు సంబంధిత అధికారులు పోలీసులు,కూడా మందలించారాని తెలుస్తోంది! నెల్లికుదురు రెవెన్యూ పోలీస్ అధికారులు కూడా చెరువు మట్టిని తరలించడం పై మాట్లాడారు,



కాని కట్టడి చేయడంలో వారు చేసిన ప్రయత్నం, తీసుకున్న చర్యల పై అనుమానాలకు తావిస్తోంది.మట్టి రవాణాకు ఉపయోగించే టిప్పర్స్ వాటి ఫిట్నెస్, డ్రైవర్స్ కు లైసెన్స్ లేవని విమర్శలు వస్తున్నాయి. అడ్డగోలు డ్రైవింగ్ అతివేగం, రాత్రివేళ ధ్వని కాలుష్యం తో గ్రామప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నాని అభ్యన్తరం తెలియజేసినా కాని పెడచెవినపెడుతున్నారని వాపోతున్నారు. అయితే తెగిన చెరువు కట్ట పునర్ నిర్మాణం కోసమే గోతులు తవ్వ తున్నామని సాకు చెప్పే అవకాశం కూడా లేక పోలేదు అనే అభిప్రాయాలు ఉన్నాయి,కనుక వెంటనే జిల్లా ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆలేరు చెరువు మట్టి తోలకం పై చర్యలు తీసుకోవాలి, చెరువులోని పెద్ద పెద్ద గూయ్యిల్లో గ్రామ ప్రజలు ప్రమాదాలకు గురి అయితే బాధ్యత ఎవరిది!అసలు చెరువులను ఓపెన్ కాస్ట్ చేసి మట్టి తొలకానికి చట్టబద్దత ఉన్నదా!ఒకవేళ అక్రమంగా తోలితే అక్రమార్కుల పై చర్యలతో పాటు, ఎంత మట్టితోలకం జరిగింది, ఎన్ని క్యూబిక్ మీటర్స్ అక్రమంగా తరలించారు!ఆ మట్టికి రేటు కట్టించాలి, భవిష్యత్తులో గొయ్యిలోమనుషులు పడి చనిపోతే బాధ్యత ఎవరిది అనే కోణం లో సీరియస్ గా చర్యలు తీసుకోవాలి, మొత్తం జిల్లా లోని చెరువుల మట్టి పై అధికారుల నియంత్రణ ఉండాలి, మట్టి దోపిడీకి గురికాకుండ అధికారులు ప్రభుత్వనికి ఆదాయం చేకూరే విదంగా చర్యలు, అదేవిదంగా చెరువు తెగిన కట్ట పునర్ నిర్మాణ నాన్యత పై అధికారులు జాగ్రత్త లు తీసుకోవాలి ప్రకృతి, పర్యావరణ ప్రేమికులు, ప్రజలు కోరుకుంటున్నారు

**కాంట్రాక్టర్ లేదా సైట్ మానేజ్ వివరాలు :**

స్పందించలేదు, ఫోన్ లిఫ్ట్ చేయలేదు,దాటవేత ధోరణి కనపర్చాడు

**జిల్లా ఇరిగేషన్ అధికారివివరణ :**

తెగిన చెరువు కట్టనిర్మాణానికి, హైవే నిర్మాణానికి మట్టి తోడక పెర్మిషన్ ఇచ్చాం, ఒకవేళ పెర్మిషన్ మించి మట్టిని తోడితే చర్యలు ఉంటాయి,



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101